News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :129 | ఖమ్మం | గురువారం, జూన్ 27, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# నన్ను కుప్పంలో లాక్ చేయాలని కుట్ర

- ఓటుకు 5 వేలు పంచారు
- కొందరు టీడీపీ నేతలను మభ్యపెట్టారు
- అందుకే ఆశించిన మెజారిటీ రాలేదు
- పేదరిక నిర్మూలనకు ఇక్కడి నుంచే శ్రీకారం
- సింపుల్ ప్రభుత్వం.. సమర్థ పాలన
- ఇదే నా సర్కారు విధానం
- అధికారులు అలా పనిచేయాలి
- బలవంతపు జనసమీకరణలు ఉండవు
- భారీ కాన్వాయ్ హంగామా ఉండదు: సీఎం
- కుప్పంలో ముగిసిన పర్యటన



సీకే న్యూస్ హైదరాబాద్ : 'రాష్ట్రంలో మరెక్కడా నేను దృష్టి పెట్టకుండా కుప్పంలోనే నన్ను లాక్ చేసేందుకు కుట్ర పన్నారు. అందుకే ఇక్కడ ఓటుకు రూ.5 వేలు పంచారు. కొంతమంది టీడీపీ నాయకులను మభ్య పెట్టారు. అయినా పట్టించుకోకుండా రాష్ట్రమంతటా తిరిగాను. అందుకే కుప్పంలో ఆశించిన మెజారిటీ రాలేదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సొంత నియోజకవర్గం కుప్పంలో ఆయన రెండ్రోజుల పర్యటన బుధవారం ముగిసింది. ఉదయం అర్అండ్‌బీ అతిథిగృహంలో ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. తర్వాత నియోజకవర్గంలోని అధికారులతో, టీడీపీ శ్రేణులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కుప్పం నియోజకవర్గం నుంచే శ్రీకారం చుడతాను. సింపుల్ గవర్నమెంట్.. సమర్థ ప్రభుత్వం (ఎఫెక్టివ్ గవర్నెన్స్) నా విధానం. దీనికి అనుగుణంగా అధికారులు పనిచేయాలి. గత ప్రభుత్వ పాలనకు, ఇప్పటికి చాలా వ్యత్యాసం ఉంటుంది. అధికారులు ఫిజికల్‌గా, వర్చువల్‌గా పనిచేసేందుకు సిద్ధపడండి. బలవంతపు జనసమీకరణతో పెద్ద సమావేశాలు, భారీ కాన్వాయ్ హంగామా ఈ ప్రభుత్వంలో ఉండవు. సాయంత్రం 6 తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు చెప్పాను. కుప్పం సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి. ఇక్కడ రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు

వివరాలు 2లో..



# ఆరు నెలల్లో అన్నీ తారుమారవుతాయి..

## పరేషాన్ కావద్దు: పార్టీ నాయకులతో కేసీఆర్

- అధినేతను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- పార్టీ మారతారన్న ఊహాగానాల నేపథ్యంలో
- ప్రాధాన్యం సంతరించుకున్న భేటీ
- మరో నలుగురు నగర ఎమ్మెల్యేలతో కూడా..
- ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్ మంతనాలు
- మహిపాల్‌రెడ్డి చూపు.. బీజేపీ వైపు?
- కమలం గూటికి పటాన్‌చెరు ఎమ్మెల్యే!
- ఈడీ తనిఖీలతో ఆందోళనలో బీఆర్ఎస్ నేత
- ఢిల్లీకి రహస్య టూర్.. బీబీ పాటిల్‌తో భేటీ
- ఎమ్మెల్యే వెంట సంగారెడ్డి బీజేపీ నేతలు

సీకే న్యూస్ హైదరాబాద్ : 'ఆరు నెలల్లో అన్నీ తారుమారవుతాయి.. పరేషాన్ కావద్దు' అని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. పార్టీ నాయకులతో అన్నారు. ఎవరికీ ఎప్పుడూ ఏదీ తక్కువ చేయలేదని, అయినా కొందరు పార్టీ మారడం బాధాకరమన్నారు. అధికార దాహంతో, స్వార్థంతో పార్టీ వీడుతున్న నాయకులపై సుప్రీంకోర్టుకు వెళ్దామని పేర్కొన్నారు. బుధవారం పార్టీ ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి (ఉప్పల్), మర్రి రాజశేఖర్‌రెడ్డి (మల్కాజి గిరి), కాలేరు వెంకటేశ్ (అంబర్‌పేట), దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి (ఎల్బీ నగర్), చామకూర మల్లారెడ్డి (మేడ్చల్) కేసీఆర్‌ను కలిశారు. పలువురు నగర ఎమ్మెల్యేలు బీఆర్ఎ స్‌ను వీడి కాంగ్రెసలో చేరుతారన్న ఊహాగానాల నేపథ్యంలో ఈ ఐదుగురూ కేసీఆర్‌ను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ముఖ్యంగా బండారి లక్ష్మారెడ్డి పార్టీ మారతారని నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులే చర్చించుకోవడం, చేరడం ఖాయమైందని.. ముహూర్తం కోసం చూస్తున్నారన్న మాటలు కార్యకర్తల నుంచి వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో ఆయన కేసీఆర్‌ను కలవడంతో ఆ ఊహాగానాలకు తెరపడినట్టేనని కొందరు భావిస్తుండగా, మరికొందరు నాయకులు మాత్రం పార్టీ మారే అవకాశాలను కొట్టిపారేయలేమని వాదిస్తున్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలు కేసీఆర్‌ను కలిసి చర్చలు జరిపినప్పుడు మాజీ మంత్రి హరీశ్‌రావు కూడా ఉన్నట్లు సమాచారం. లక్ష్మారెడ్డి వెంట నియోజకవర్గ నాయకులు తరలివెళ్లారు. నాయకులందరూ కేసీఆర్‌తో ఫొటోలు దిగిన అనంతరం అక్కడే భోజనాలు చేశారు. ఆయనను కలిసిన వారిలో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాతామధు, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు. వారితో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు దాదాపు ఐదు గంటల పాటు కేసీఆర్ ఫాంహౌసకు వచ్చిన కార్యకర్తలను కలిశారు.

# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం.. ప్రభుత్వ వివరణ కోరిన హైకోర్టు




- హుజూరాబాద్ నియోజకవర్గంలో చెక్కుల పంపిణీ విషయమై కోర్టును ఆశ్రయించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో అధికారులు చెక్కులు పంపిణీ చేయకుండా ఆపుతున్నారని కోర్టులో పిటిషన్
- ఈ నెల 27 వరకు చెక్కులు పంపిణీ చేయకుంటే బౌన్స్ అయ్యే ప్రమాదం ఉందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే
- త్వరగా పంచడానికి అనుమతులు ఇప్పించాలంటూ న్యాయస్థానాన్ని కోరిన కౌశిక్ రెడ్డి

వివరాలు 2లో..

# ప్రజాదర్బార్‌కు జనం బారులు

## రాష్ట్రవ్యాప్తంగా తరలివస్తున్న వైనం

## సావధానంగా సమస్యలు వింటున్న మంత్రి లోకేశ్




సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్ర మంత్రి లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పోటెత్తుతున్నారు. గుంటూరు జిల్లా ఉండవల్లి కరకట్ట నివాసం వద్ద ఈ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరి సమస్య వింటూ పరిష్కారం చేస్తానని ఆయన

వివరాలు 2లో..

మా పార్టీ కార్యాలయాలను

# కూల్చబోతున్నారు



- కార్యాలయాల కూల్చివేతకు రంగం సిద్ధమైందన్న పిటిషనర్
- ఇప్పుడు కూల్చివేయబోవడం లేదన్న ప్రభుత్వం తరపు న్యాయవాది
- అనుమతులు లేకుండా నిర్మించిన కార్యాలయాలకు నోటీసులు ఇచ్చినట్లు వెల్లడి

వివరాలు 2లో..

# లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

- వరుసగా రెండోసారి లోక్‌సభాధ్యక్ష పదవి
- మూజువాణి ఓటుతో విజయం
- మీ చిరునవ్వుతో లోక్‌సభలో ఆనందం వెల్లివిరుస్తుంది
- చరిత్రలోనే స్వర్ణయుగానికి మీరు నేతృత్వం వహిస్తున్నారు
- ఓం బిర్లాపై ప్రధాని మోదీ ప్రశంసలు
- విపక్షాలకూ అవకాశమివ్వండి
- ఓం బిర్లాను కోరిన రాహుల్ గాంధీ
- సస్పెన్షన్ల పర్వం కూడదన్న విపక్షాలు
- మోదీ, రాహుల్ పరస్పర కరచాలనం
- ఎమర్జెన్సీ, ఇందిరపై స్పీకర్ విమర్శలు
- భగ్గుమన్న కాంగ్రెస్, ప్రతిపక్షాలు
- సభ వెలుపల బీజేపీ ఆందోళనలు




సీకే న్యూస్ హైదరాబాద్ :పద్దెనిమిదో లోక్‌సభ స్పీకర్‌గా బీజేపీ ఎంపీ ఓం బిర్లా ఎన్నికయ్యారు. 48 ఏళ్ల తర్వాత మళ్లీ లోక్‌సభ సభాధ్యక్ష పదవికి ఎన్నిక జరగ్గా.. ఓం బిర్లా మూజువాణి ఓటుతో విజయం సాధించారు. దీంతో వరుసగా రెండోసారి సభాధ్యక్షులుగా ఎన్నికైన ఐదో స్పీకర్‌గా ఓం బిర్లా గుర్తింపు పొందారు. బుధవారం ఉద యం 11 గంటలకు

వివరాలు 2లో..

# మెట్టు దిగిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి..

- ఢిల్లీలో వేణుగోపాల్, దీపాదాస్‌తో భేటీ
- ఫలించిన అధిష్ఠానం బుజ్జగింపులు
- కాంగ్రెస్‌తోనే జాతి ఐక్యతన్న ఎమ్మెల్సీ
- పార్టీలో మొదటి నుంచి ఉన్నవారికి ప్రాధాన్యం: దీపాదాస్ మున్షీ

వివరాలు 2లో..





# ఎట్టకేలకు పిన్నెల్లి అరెస్టు

- ఈవీఎం ధ్వంసం, హత్యాయత్నం కేసుల్లో అదుపులోకి
- ఎస్పీ కార్యాలయానికి తరలింపు.. 'బెయిల్' పిటిషన్‌ను కోర్టు కొట్టేసిన వెంటనే రంగంలోకి పోలీసులు.. మొత్తం 14 కేసులు
- నేరారోపణలు తీవ్రమైనవి.. బెయిల్ ఇస్తే ప్రజలకు తప్పుడు సంకేతాలు.. బెయిల్ పిటిషన్లు కొట్టివేత
- పోలింగ్‌రోజు ఈవీఎంల ధ్వంసం, సీఐపై దాడి, హత్యాయత్నం కేసుల్లో 'బెయిల్' కోరిన పిన్నెల్లి

వివరాలు 2లో..



# ఫుల్ టైం గవర్నర్ గా సీపీ రాధాకృష్ణన్!

- త్వరలో ప్రకటించనున్న కేంద్రం?
- వరుసగా మూడో తమిళ వ్యక్తికి చాన్స్
- 3,4 నెలల్లో 9 రాష్ట్రాల గవర్నర్ల పదవీకాలం పూర్తి
- పలు రాష్ట్రాల్లో టికెట్లు దక్కని సీనియర్లకు గవర్నర్లుగా అవకాశం
- రేసులో కిరణ్ కుమార్ రెడ్డి, అశ్విన్ కుమార్ చౌబే

సీకే న్యూస్ హైదరాబాద్ : సీపీ రాధాకృష్ణన్ ను తెలంగాణ పూర్తిస్థాయి గవర్నర్ గా కొనసాగించే అవకాశం ఉందని తెలుస్తోంది. జార?ండ్ గవర్నర్ గా కొనసాగుతున్న రాధాకృష్ణన్.. ప్రస్తుతం తెలంగాణ, పుదుచ్చేరికి ఇన్ చార్జిగా ఉన్నారు. ఆయన తెలంగాణలో పూర్తి స్థాయి గవర్నర్ గా కొనసాగాలని కోరుకుంటున్నారని తెలుస్తోంది.

వివరాలు 2లో..

# మెట్టు దిగిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి..

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వీడడం ఖాయమన్న వార్తలకు ఫుల్‌స్టాప్ పడింది. తనకు సమాచారం ఇవ్వకుండానే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కాంగ్రెసలో చేర్చుకున్నారని తీవ్ర మనస్తాపం చెందిన జీవన్‌రెడ్డి ఎట్టకేలకు మెట్టు దిగారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్నవాళ్ల అభిప్రాయాల ఆధారంగానే చేరికలు, ఇతర విషయాలలో ముందుకెళతామని అధిష్ఠానం హామీ ఇవ్వడంతో ఆయన శాంతించారు. రంగంలోకి దిగిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పరిస్థితిని చక్కబెట్టారు. మూడ్రోజులుగా అసంతృప్తితో రగిలిపోతూ పార్టీని వీడేందుకు సిద్ధపడిన జీవన్‌రెడ్డికి పార్టీ అధిష్టానం నుంచి పిలుపు వచ్చింది. కేసీ వేణుగోపాల్ ఫోన్ చేసి ఢిల్లీ రావాలని కోరడంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి బుధవారం సాయంత్రం జీవన్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. తెలంగాణ భవన్‌లోని శబరి బ్లాక్‌లో జీవన్‌రెడ్డితో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అరగంటపాటు చర్చలు జరిపారు. అయినా జీవన్‌రెడ్డి వెనక్కి తగ్గలేదు.

ఆ తర్వాత ముగ్గురూ కలిసి కేసీ వేణు గోపాల్ ఇంటికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు బీఆర్ఎసలోకి వెళ్లినా తాను పార్టీని నమ్ముకుని ఉన్నానని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి చెప్పినట్లు తెలిసింది. కాంగ్రెసలో ఎమ్మెల్యే సంజయ్ చేరికపై అసంతృప్తి వ్యక్తం చేశారని సమాచారం. జీవన్‌రెడ్డిని బుజ్జగించిన పెద్దలు.. పార్టీ అండగా ఉంటుందని, దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకుంటున్న సమయంలో పార్టీని వీడవద్దని కోరినట్లు తెలిసింది. దీంతో చల్లబడిన జీవన్‌రెడ్డి సమ్మతించారు. భేటీ అనంతరం బయటికి వచ్చాక జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తనకు కాంగ్రెస్సే ముఖ్యమంటూ వెల్లడించారు. కార్యకర్తలను కాపాడుకోవడం ఏ పార్టీకైనా ముఖ్యమని అన్నారు.

కార్యకర్తల ఆత్మగౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని, వారి ఆలోచనలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెసకు మెరుగైన ఫలితాలు వచ్చాయని, లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, జాతి ఐక్యతను కాంగ్రెస్ కాపాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలను కాంగ్రెస్ నెరవేరుస్తుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో అమలుకాని పథకాలను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఏకకాలంలో రూ.31 వేల కోట్లతో రుణమాఫీకి కాంగ్రెస్ సంకల్పించదని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**ఫిరాయింపులపై బీఆర్ఎస్ మాట్లాడటమా?: దుద్దిళ్ల**

పార్టీలో సీనియర్ నేత అయిన జీవన్‌రెడ్డిని కించపరచడం తమ ఉద్దేశ్యం పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే చేరికను అగౌరవంగా, అమర్యాదగా భావించి ఉండవచ్చన్నారు. పార్టీలో చేరికలకు తలుపులు తెరిచే ఉన్నాయన్నారు. కాంగ్రెసలో మొదటి నుంచి ఉన్నవారికి ప్రాధాన్యం తగ్గకుండా చూస్తామని స్పష్టం చేశారు. ఏ నిర్ణయం తీసుకున్నా కేసీ వేణుగోపాల్‌తో చర్చించే తీసుకుంటామని చెప్పారు. మీడియా అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ.. టీపీసీసీ అధ్యక్ష పదవిపై నిర్ణయం అధిష్ఠానానిదేనని ఆమె పేర్కొన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతల విమర్శలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఫిరాయింపులపై ప్రశ్నించేందుకు ఆ పార్టీకి కాస్త అయినా నైతికత ఉండాలని మండిపడ్డారు. అధికారంలో ఉండగా కాంగ్రెసను అంతం చేయాలని ప్రయత్నించారన్నారు. ఇపుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మార్పు ఎలా ఉందో స్పష్టంగా కనపడుతోందని ఆయన పేర్కొన్నారు.

# నన్ను కుప్పంలో లాక్ చేయాలని కుట్ర

- మొదటి పేజి తరువాయి

కనిపించకూడదు. రాజకీయ ప్రోద్బలంతో గత ప్రభుత్వ హయాంలో పెట్టిన కేసులను ఎత్తేయండి. గత ఐదేళ్లలో కొందరు అధికారులు మనసు చంపుకొని పనిచేశారు. మరికొందరు వైసీపీ నేతలకు సహకరించారు. నా సొంత నియోజకవర్గానికి రాకుండా నన్ను అడ్డుకున్నారు. నాపైనా హత్యాయత్నం కేసు పెట్టారు' అని గుర్తుచేశారు.

**కష్టపడిన వారికి పదవులిస్తా..**

పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ఏ ఒక్కరినీ వదులుకోనని చంద్రబాబు స్పష్టంచేశారు. 'ఐదేళ్ల వైసీపీ పాలనలో మీరు పడిన కష్టం గుర్తుంది. అలాంటివారికి పదవులిచ్చే బాధ్యత నాది. గత ఐదేళ్లలో జరిగినంత హింస, దాడులు, దారుణాలు నా జీవితంలో చూడలేదు. నన్ను నైతికంగా దెబ్బ తీయాలని చూశారు. నేతలు, కార్యకర్తలపై దాడులు చేసి ప్రలోభపరిచే ప్రయత్నం చేశారు. అయితే గత ప్రభుత్వంలో చేసిన తప్పులు మీరు చేయొద్దు. వారికి, మనకు ఉన్న తేడా ప్రజలకు కనిపించాలి. సామాన్య కార్యకర్తలను ఎంపీలు, మంత్రులను చేసిన ఘనత టీడీపీది. కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యత నాది' అని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. అతిథిగృహంలో శాంతిపురం మండలానికి చెందిన సుధాకర్, ప్రియ దంపతుల కుమార్తెకు 'చరణి'గా చంద్రబాబు నామకరణం చేశారు.

**అర్జీల పరిష్కార బాధ్యత కలెక్టర్‌కు..**

నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టాక చంద్రబాబు తొలిసారి తన సొంత నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గంతో పాటు చిత్తూరు జిల్లా నలుమూలల నుంచీ ప్రజలు ఆయన్ను చూసేందుకు, కలిసేందుకు పోటెత్తారు. బుధవారం ఆర్‌అండ్‌బీ అతిథిగృహానికి వేల సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. ప్రజలు కూడా పెద్దఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను అర్జీల రూపంలో చంద్రబాబుకు అందించారు. వారందరినీ ఆయన పేరుపేరునా పలకరించి.. అర్జీలు తీసుకుని పరిష్కార బాధ్యతను కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు అప్పగించారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి, వారితో అధిక సమయం మాట్లాడారు. అనంతరం అధికారులు, నాయకులు కుప్పంలోని పీఈఎస్ హెలిప్యాడ్‌లో ఆయనకు వీడ్కోలు పలికారు. సీఎం పర్యటనలో రవాణా మంత్రి ఎం.రాంప్రసాద్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.

# ఎట్టకేలకు పిన్నెల్లి అరెస్టు

మాచర్లలో రాజకీయ అరాచకాలకు కేరాఫ్‌గా మారిన వైసీపీ మాజీ శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆట ఎట్టకేలకు కట్టింది. ఈవీఎం ధ్వంసం, సీఐపై దాడి, టీడీపీ ఏజెంట్లపై దౌష్ట్యానికి పాల్పడిన కేసుల్లో నరసరావుపేటలో బుధవారం ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో ఆయన వేసిన పిటిషన్లు బుధవారం తిరస్కరణకు గురయ్యాయి. ఆ వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. మధ్యాహ్నం 3.47 గంటల సమయంలో పిన్నెల్లిని అదుపులోకి తీసుకుని ఎస్పీ కార్యాలయానికి తరలించారు. అరెస్టు వార్తను ఎస్పీ మల్లికాగార్గ్ రాత్రి 7 గంటల సమయంలో ధ్రువీకరించారు. ఆయనను వైద్య పరీక్షల నిమిత్తం ఎస్పీ కార్యాలయం నుంచి నరసరావుపేటలోని ప్రభుత్వ ఆస్పత్రికి 8 గంటల సమయంలో తరలించారు. అనంతరం 9.13 గంటలకు ఆస్పత్రి నుంచి ఎస్పీ కార్యాలయానికి తిరిగి తీసుకొచ్చారు. మాచర్ల నియోజకవర్గంలో కేసులు నమోదు కావడంతో ఆయనను మాచర్ల కోర్టులో హాజరు పరచాలని పోలీసులు నిర్ణయించారు. రాత్రి 10 గంటల సమయంలో ఎస్పీ కార్యాలయం నుంచి పిన్నెల్లిని మాచర్ల కోర్టులో హాజరు పరిచేందుకు తరలించారు. పోలింగ్ రోజు, ఆ తర్వాత మొత్తం పిన్నెల్లిపై 14 కేసులు నమోదయ్యాయి. వీటిలో మూడు హత్యాయత్నం కేసులు ఉన్నాయి.

**సీసీటీవీ ఫుటేజీ బయటకు రాకపోతే..!**

పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను ధ్వంసం చేస్తున్న సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చింది కాబట్టి పిన్నెల్లిపై పోలీసులు అరెస్టు చేయగలిగారు. అదే గనుక ఈ దృశ్యాలు బయటకు రాకుంటే పిన్నెల్లి చేసిన సవాలక్ష పాపాల్లాగే ఈ నిజం కూడా సమాధి అయిపోయేదే. ఎన్నికలు జరిగిన మే 13వ తేదీన కేపీ గూడెం, రాయవరం పోలింగ్ బూత్‌లపై దాడులు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న టీడీపీ ఏజెంట్లపై హత్యాయత్నం చేశారు. టీడీపీ పోలింగ్ ఏజెంట్ రేఖ్యానాయక్‌పై పిన్నెల్లి అనుచరులు హత్యాయత్నం చేశారు. ఓటర్లను పోలింగ్ కేంద్రం నుంచి తరిమికొట్టారు. పిన్నెల్లి నేతృత్వంలో వైసీపీ గూండాలు పోలింగ్ కేంద్రాన్ని ముట్టడించారు. దీనిపై టీడీపీ నేతలు... అప్పుడే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పట్టించుకోలేదు. తమపైనే ఫిర్యాదు చేస్తారా.. అంటూ వైసీపీ గూండాలు మరింతగా రెచ్చిపోయారు. బరిసెలతో మూకుమ్మడి దాడులు చేశారు. ఈ వీడియోలను టీడీపీ నేతలు బయటపెట్టడంతో రాష్ట్రమంతా విస్తుపోయింది. ఈసీ రంగంలోకి దిగి పిన్నెల్లి అరెస్టుకు ఆదేశించింది.

**ఎన్నికలకు విఘాతం కలిగిస్తే శిక్ష తప్పదు!**

ఎన్నికల ప్రక్రియకు విఘాతం కల్గించే ఎవరికైనా శిక్ష తప్పదని భారత ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈవీఎంల ధ్వంసం, ఇతర నేరాలపై నమోదైన కేసుల్లో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారావు ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టివేయడం, ఆ వెంటనే ఆయనను పోలీసులు అరెస్టు చేయడాన్ని దృష్టిలో ఉంచుకుని ఈసీ ఈ వ్యాఖ్యలు చేసింది. దీనిపై బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. "రాజ్యాంగబద్ధంగా శాంతియుతంగా జరగాల్సిన ఎన్నికల ప్రక్రియను అడ్డుకునేలా దుస్సాహసాలకు ఇక ముందు ఎవరూ పాల్పడబోరని ఆశిస్తున్నాం. ఈవీఎం డ్యామేజ్‌కు కారణమైన నిందితుడిని అరెస్టు చేయడంతో ఈ అంశానికి తార్కిక ముగింపు లభించినట్టే. చట్టానికి ఎవరూ అతీతులు కాదనే సూత్రాన్ని ఇది బలపరిచింది. ఎన్నికల ప్రక్రియను పరిరక్షించడానికి ఈసీ కట్టుబడి ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థను బెదిరించే వారిని ఉపేక్షించబోం" అని ఆ ప్రకటనలో కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. కాగా, మే 13వ తేదీన పోలింగ్ సందర్భంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంలను ధ్వంసం చేసిన ఘటనను కేంద్ర ఎన్నికల తీవ్రంగా పరిగణించింది. ఆయనను తక్షణమే అరెస్టు చేయాలని

# లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

- మొదటి పేజి తరువాయి

సభ ప్రారంభమయ్యాక.. ఓంబిర్లా పేరును ప్రతిపాదిస్తూ ప్రధాని మోదీ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తోపాటు.. కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు, టీడీపీపీనేత లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు ఎన్డీ యే ఎంపీలు ఈ తీర్మానాన్ని బలపరిచారు. ఇండియా కూటమి తరఫున కె.సురేశ్ పేరును ప్రతిపాదిస్తూ శివసేన(ఉద్ధవ్ వర్గం) ఎంపీ అరవింద్ సావంత్ తీర్మానాన్ని తీసుకురాగా.. విపక్ష కూటమి ఎంపీలు బలపరిచారు. అనంతరం మూజువాణి ఓటుతో ఓం బిర్లా ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మెహతాబ్ ప్రకటించారు. ఆ వెంటనే ప్రధాని మోదీ లేచి.. ఓం బిర్లా వద్దకు వెళ్లి, ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా ఓం బి ర్లా వద్దకు వెళ్తుండగా.. మోదీ ఆయనను రమ్మంటూ ఆహ్వానించారు. వీరిద్దరూ కలిసి ఓం బిర్లాకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మోదీ, రాహుల్ కరచాలనం చేసుకున్నారు. ఆ తర్వాత పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు వీరిద్దరితో కలిసి ఓం బిర్లాను స్పీకర్ స్థానం వద్దకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ సభలో సంప్రదాయాలు, విలువలను కాపాడతానన్నారు. సభలో భిన్నాభిప్రాయాలు, విమర్శలు ఉండొచ్చని, అయితే.. లోక్‌సభ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకాలను ఏర్పరచకూడదని కోరారు. సభను అడ్డంకులు లేకుం డా నడపాలన్నదే తన అభిమతమన్నారు.

ప్రతిపక్షాలు ఇచ్చే నిర్మాణాత్మక సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "ఒక పార్టీ నుంచి ఒకేఒక్క సభ్యుడున్నా.. అతనికి కూడా మాట్లాడే సమయం దక్కాలి. ప్రతి ఒక్కరూ పార్లమెంటరీ సంప్రదాయాలను పాటించాలి. అలా జరగని పక్షంలో.. కొన్నిసార్లు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. నేనెప్పుడూ ఏ సభ్యుడికి వ్యతిరేకంగా ప్రవర్తించాలని కోరుకోను" అని స్పష్టం చేశారు. అనంతరం లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా రాహుల్‌గాంధీ నియామకాన్ని ఆమోదిస్తూ పార్లమెం ట్ వ్యవహారాల శాఖ అధికారిక ప్రకటనను విడుదల చేసింది. పార్లమెంట్ చట్టం-1977 ప్రకారం ఆయనకు అన్ని రకాల వసతులను కల్పించనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది.

**ప్రధాని మోదీ ప్రశంసలు**

ఓం బిర్లా రెండోసారి స్పీకర్‌గా ఎన్నికవ్వడంతో ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. "మీ చిరునవ్వుతో సభలో ఆనందం వెల్లివిరుస్తుంది. మీ చిరునవ్వు సభను ఎల్లప్పుడూ సంతోషకర వాతావరణంలో ఉంచుతుంది. కొన్ని దశాబ్దాలుగా సభాపతిగా పనిచేసిన వారంతా ఎటువంటి పోటీని ఎదుర్కోలేదు. కానీ మీరు ఎన్నికల్లో గెలిచి, చరిత్ర సృష్టించారు. చరిత్రలోనే స్వర్ణయుగానికి మీరు నేతృత్వం వహిస్తున్నారు.

## నిమ్జ్ తో 3 లక్షల మందికి ఉద్యోగాలు

- మొదటి పేజి తరువాయి

కాస్ట్ పెరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చబోతున్నామని చెప్పారు. రూ. 31 వేల కోట్ల రూపాయల రైతు రుణ మాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోతున్నామని తెలిపారు. మల్లన్నసగర్ భునిర్వసుతుల కోసం. 123.+శీ. రద్దు చేయాలని ఆ సైన్డ్ భూములు పట్టా భూములకు సమానంగా నష్టపరిహారం చెల్లించాలని పోరాటం చేశామని ఈ మేరకు తగిన న్యాయం చేస్తామని చెప్పారు. సీఎం యువకుల కోసం ×౦× , స్కిల్ డౌలప్మెంట్ సెంటర్ లు తీసుకొస్తున్నారని వాటి వల్ల యువతలో ఎంతో నైపుణ్యత పెరుగుతుందని చెప్పారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం.. ప్రభుత్వ వివరణ కోరిన హైకోర్టు

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం ఎందుకు జరుగుతోందో వివరణ ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. మంత్రి ఆదేశాలతో అధికారులు చెక్కులు పంపిణీ చేయకుండా ఆపుతున్నారని కోర్టు ముందు విన్నవించారు. ఈ నెల 27 వరకు చెక్కులు పంపిణీ చేయకుంటే బౌన్స్ అయ్యే ప్రమాదం ఉందని, త్వరగా పంచడానికి అనుమతులు ఇప్పించాలని కౌశిక్ రెడ్డి న్యాయస్థానాన్ని కోరారు. కౌశిక్ రెడ్డి పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం చెక్కులను పంపిణీ చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని అధికారులను ప్రశ్నించింది. చెక్కుల పంపిణీలో ఎందుకు జాప్యం జరుగుతోందో వివరణ ఇవ్వాలని అధికారులను కోర్టు ఆదేశించింది.

## మా పార్టీ కార్యాలయాలను కూల్చబోతున్నారు

ఆంధ్రప్రదేశ్‌లోని తమ పార్టీ కార్యాలయాలను కూల్చివేయబోతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బుధవారం రాష్ట్ర హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. కార్యాలయాల కూల్చివేతకు రంగం సిద్ధమైందని పిటిషనర్ తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. అయితే, తాము ఇప్పటికిప్పుడు కూల్చి వేయబోవడం లేదని ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలిపారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాక కోర్టుకు సమర్పిస్తామన్నారు. అనుమతులు లేకుండా నిర్మించిన కార్యాలయాలకు మాత్రమే నోటీసులు ఇచ్చినట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కోర్టు విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## ప్రజాదర్బార్‌కు జనం బారులు

- మొదటి పేజి తరువాయి

హామీ ఇస్తుండడంతో ప్రతి ఒక్కరూ తమ సమస్యలు విన్నవించేందుకు బారులు తీరుతున్నారు. బుధవారం పెదవడ్లపూడికి చెందిన మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సభ్యులు తమ గౌరవ వేతనాలు పెంచాలని లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రూ.3వేలు ఇస్తున్నారని, రూ.5-10వేలు చేయాలని కోరారు. పాఠశాలల్లో రాగిజావ, కోడిగుడ్లు ఉడకబెట్టేందుకు అదనంగా డబ్బులేమీ ఇవ్వడం లేదని, అందుకయ్యే వంటగ్యాసకు తమ జీతం డబ్బుల నుంచే వెచ్చిస్తున్నామని వాపోయారు. జీతాలు కూడా సక్రమంగా అందడం లేదని, పని ఒత్తిడి అధికంగా ఉందని, వైసీపీ ప్రభుత్వంలో తమ మాట వినేవారు లేరని, కూటమి ప్రభుత్వంలో సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజాదర్బార్‌కు వచ్చామని చెప్పారు. అలాగే, నాలుగు చక్రాల మీటర్ సైకిల్ ఇప్పించి ఆదుకోవాలని తాడేపల్లి మండలం సీతానగరానికి చెందిన దివ్యాంగుడు ఎస్.రమేష్ విన్నవించారు. పనికి తగ్గ జీతం ఇవ్వాలని, పని ఒత్తిడి తగ్గించాలని, సెలవులు మంజూరు చేయించాలని మంగళగిరి ఆశావర్కర్లు కోరారు. విశాఖ జిల్లా కొమ్మాదిలో నకిలీ సర్టిఫికెట్లు తయారుచేసి సామాన్యుల జీవితాలతో చెలగాటమాడుతున్న సన్యాసిరావుపై చర్యలు తీసుకోవాలని విశాఖకు చెందిన బి. ప్రవీణ్‌కుమార్ కోరారు. ఇలా ప్రతి ఒక్కరూ తమ సమస్యలతో తెల్లవారుజామున 5.30 గంటలకే ప్రజాదర్బార్ వద్ద బారులుతీరుతుండడంతో కరకట్ట కిటకిటలాడుతోంది.

## ఫుల్ టైం గవర్నర్ గా సీపీ రాధాకృష్ణన్!

- మొదటి పేజి తరువాయి

దీనిపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అదే జరిగితే తెలంగాణ ఆవిర్భావం తర్వాత వచ్చిన ముగ్గురు గవర్నర్లు తమిళులే అవుతారు.

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అప్పుడు ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ గా ఈఎస్ఎల్ నరసింహన్ కొనసాగారు. ఆ తర్వాత బీజేపీ తమిళనాడు అధ్యక్షురాలిగా కొనసాగిన తమిళిసై సౌందర రాజన్ ను తెలంగాణ గవర్నర్ గా కేంద్రం నియమించింది. పార్లమెంటు ఎన్నికలకు ముందు ఆమె గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. దీంతో జార?ండ్ గవర్నర్ గా ఉన్న సీపీ రాధాకృష్ణన్ ను కేంద్రం తెలంగాణ ఇన్ చార్జి గవర్నర్ గా నియమించింది. దాదాపు మూడు నెలలుగా సీపీ రాధాకృష్ణన్ ఇన్ చార్జి గవర్నర్ గా కొనసాగుతున్నారు. కేరళ, ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ సహా తొమ్మిది రాష్ట్రాల గవర్నర్ల పదవీకాలం మరో మూడు నాలుగు నెలల్లో ముగియనుంది. కర్నాటక, తెలంగాణ గవర్నర్లుగా మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, అశ్విన్ కుమార్ చౌబేలను నియమిస్తారనే ప్రచారం కూడా ఓ వైపు సాగుతోంది. హర్యానా, మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత లేదా అంతకన్నా ముందే గవర్నర్ల నియామకాలు చేపట్టవచ్చని సమాచారం. ఎంపీలుగా అవకాశం దక్కని వారిని ఈ రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమించే అవకాశం ఉంది. తెలంగాణ నుంచి సీనియర్ నేతలు సీహెచ్ విద్యాసాగర్ రావు (మహారాష్ట్ర), బండారు దత్తాత్రేయ (హర్యానా), ఎన్ ఇంద్రసేనారెడ్డి (త్రిపుర)లను గవర్నర్లుగా కేంద్రం నియమించింది. విద్యాసాగర్ రావు పదవీకాలం పూర్తి చేసుకుని స్వరాష్ట్రానికి తిరిగి రాగా, మరో ఇద్దరు గవర్నర్లుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణకు పూర్తి స్థాయి గవర్నర్ ను నియమిస్తే రాధాకృష్ణన్ కే మొదటి ప్రాధాన్యం ఉంటుందని సమాచారం.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు మూడు సంవత్సరాల పిఎఫ్ పాస్ బుక్ వివరాలు అందజేయాలి.

**ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పీఎఫ్ కమిషనర్ కనకమ్మకి వినతిపత్రం అందజేత.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జూన్ 26,** కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు, కొత్తగూడెం, ఇల్లెందు సత్తుపల్లి వివిధ గనులు డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు మరియు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు సీఎం పిఎఫ్ ( సి ఆర్ పి ఎఫ్ )పాస్ బుక్కులలో జమ కు సంబంధించి వివరాలు 2024 మార్చి 31 వరకు మూడు సంవత్సరాల వార్షిక వివరాల పాస్ బుక్కుల అందజేయాలని కోరుతూ బుధవారం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కొత్తగూడెం సీఎం పిఎఫ్ కార్యాలయంలో పిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం కనకమ్మకి నాయకులు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ అన్ని విభాగాల సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ,ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు సంబంధించి గత మూడు సంవత్సరాలుగా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సి ఎం పి ఎఫ్ బొగ్గు గని కార్మికుల భవిష్యనిధి) వార్షిక జమ వివరాల తో కూడిన పాస్ బుక్ లు అందజేయలేదని వెంటనే అందచేయాలని సింగరేణి



పర్మినెంట్ కార్మికులతో పాటు వర్కర్లకు కూడా ఆన్లైన్ అందుబాటులో ఉంచాలని కోరారు, చనిపోయిన లేదా అనారోగ్య కారణాలతో ఇతర కారణాలతో పని మాని వేసిన కాంట్రాక్ట్ కార్మికులకు పిఎఫ్ రిటర్న్ (వాపస్) వెంటనే ఇవ్వాలి, ప్రైవేటు వాహన డ్రైవర్లకు, సిల్ట్ మరియు నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులకు ఇతరులకు కూడా సీఎం పిఎఫ్ స్కీం అమలు చేయాలి, పెన్షన్ సమస్యలు పరిష్కరించాలి ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏదునూరి చంద్రయ్య దశ దిన కార్యక్రమానికి హాజరై

- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించిన
- వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్



**సి కె న్యూస్ వైరా నియోజకవర్గం ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్:** వైరా పట్టణానికి చెందిన కీ,, శే,, ఏదునూరి చంద్రయ్య ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మరణించారు వారి దశ దిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన లివైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్
ఈ కార్యక్రమంలో వారితో పాటు వైరా మండల కాంగ్రెస్ నాయకులు నియోజవర్గ స్థాయి నాయకులు మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పంట రుణాలు సత్వరమే అందించాలి.

- విత్తనాలు ఎరువులు, కొరత లేకుండా చూడాలి.
- సిపిఎం ఆధ్వర్యంలో చర్ల పిఎసిఎస్ ఎదుట ధర్నా వినతిపత్రం అందచేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 26,** చర్ల: ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న దృశ్య రైతులకు పంట రుణాలు వెంటనే మంజూరు చేయాలని చెర్ల మండల సిపిఎం పార్టీ కార్యదర్శి మచ్చ రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొలుత స్థానిక పి ఎ సి ఎస్ ఎదుట ధర్నా నిర్వహించి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీఈవో జిలానికి అందించారు. ఒకపక్క వర్షాభావ పరిస్థితులు నిండుగా కనపడుతున్న క్రమంలో విత్తనాలు లేక రైతులు ఆందోళన చెందుతున్న క్రమంలో సంబంధిత అధికారులు మీనా మీసాలు లెక్కించకుండా సాగు బడికి కావాల్సిన అన్ని సదుపాయాలను రైతులకు కలిగే విధంగా చూడాలని ఆయన సూచించారు. రైతుకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలు , కల్తీ పురుగు మందులు విక్రయించకుండా ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు కట్టడి చేయాలని ఆయన సూచించారు. మండల వ్యాప్తంగా ఉన్న రైతులకు ఆయా పిఏసిఎస్ ద్వారా , బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించి సేద్యానికి సానుకూలత కలిగే విధంగా చూడాలని ఆయన సూచించారు .ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పొడుపు కంటి సమ్మక్క, దొడ్డి హరినాగ వర్మ ,పామారు బాలాజీ, రైతులు శ్యామల వెంకటేశ్వర్లు, కారం ముత్తయ్య, గంగరాజు, ఈసంపల్లి రమేష్, ఈసంపల్లి గోపమ్మ, ఈసంపల్లి భద్ర కేలి, జల్లారపు నరసింహారావు తో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# నీట్ అవకతవకలపై మోదీ మౌనం వీడాలి.

- ఎన్.ఎస్.యు.ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్.
- కొత్తగూడెంలో ప్రధాని దిష్టిబొమ్మ దహనం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 26,** నీట్, యూజీ ఎంట్రన్స్ లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ప్రధాని మోదీ స్పందించక పోవడాన్ని నిరసిస్తూ ఎన్.ఎస్.యు.ఐ, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద, మోదీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్. యు. ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ మాట్లాడుతు బిహార్ లో 30 లక్షలకు నీట్ ప్రశ్నాపత్రాలు విక్రయించారని, అరెస్టులు జరుగుతాయని వార్తలు వస్తున్నా మోదీ స్పందించకపోవడం దారుణమన్నారు. నీట్ పరీక్షలో 67 మందికి ఫస్ట్ ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాల కు తావిస్తోందన్నారు. ఎనిమిది మంది స్టూడెంట్స్ 720 మార్క్స్ సాధించడం, నీట్ ఫలితాలను నిర్దిష్ట తేదీ కన్నా ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల ప్రకటన రోజు నీట్ రిజల్ట్ వెలువడడం ఎన్నో అనుమానాలు కలిగిస్తోందని తెలిపారు. నీట్ పేపర్ లీకేజ్కు బాధ్యత వహిస్తూ నీట్ చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం, ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, తదితరులు పాల్గొన్నారు...

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్.

- పాల్గొన్న గిర్నార్ సాఫ్ట్, ఆక్సిల్లోర్ సాఫ్ట్వేర్ కంపెనీలు.

**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**
స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం గిర్నార్ సాఫ్ట్, ఆక్సిల్లోర్ సాఫ్ట్వేర్ కంపెనీస్ హైదరాబాద్ వారిచే క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించారు.
ఈ డ్రైవ్ కు కళాశాలలో బిటెక్ చివరి సంవత్సరం చదువుతున్న అన్ని బ్రాంచీలు విద్యార్థులు 92 మంది హాజరయ్యారని ఈ ఇంటర్వ్యూలు ప్రీ-ప్లేస్ మెంట్ టాక్, టెక్నికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్, కోడింగ్ స్కిల్స్ ఎవాల్యుయేషన్, టెక్నికల్ హెచ్ఆర్ వన్ టు వన్, ఇంటర్వ్యూల ద్వారా మొత్తం 18 మంది విద్యార్థులను వివిధ రకాల ఉద్యోగాలకు ఎంపిక చేయటం జరిగిందని, కంపెనీ నుండి వచ్చిన ప్రతినిధి హెచ్ ఆర్ మేనేజర్ కుమారి చందన తెలిపారు.
ఉద్యోగ అర్హత సాధించిన విద్యార్థులు మొత్తం 18మందిని 01) ఏ 1 ఇంజనీర్, 02)ఎంబెడెడ్ సిస్టం డిజైన్ ఇంజనీర్, 03)రోబోటిక్ డిజైన్ ఇంజనీర్ గా వివిధ కేటగిరీ ఉద్యోగాల ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన వీరికి జీతం 3.5 ఎల్ పి ఏ ఇవ్వటం జరుగుతుందని విద్యార్థులు తమ కోర్సులు పూర్తి అయిన వెంటనే మెడికల్ స్క్రీనింగ్ పూర్తి చేయటం మరియు బీటెక్ వారికి 15 రోజులు ట్రైనింగ్ పూర్తయిన వెంటనే ఉద్యోగంలో జాయిన్ అవ్వడం జరుగుతుందని కంపెనీ ప్రతినిధి తెలియజేశారు.
ఈ సందర్భముగా ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు ,సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి మరియు విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ శ్రీమతి బండి అన్విద క్యాంపస్



రిక్రూట్ మెంట్ డ్రైవ్ లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను వర్చువల్ గా అభినందనలు తెలియజేసారు.
కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 2023-2024 బిటెక్ అన్నిబ్రాంచీల చివరిసంవత్సరం విద్యార్థినీ,విద్యార్థులకు విద్యా సంవత్సరం ముగియనుంది. తమ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే నిర్దిష్టమైన లక్ష్యంతో ఉన్నతమైన విలువలు కలిగిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్ మెంట్ డ్రైవ్ ను ఇప్పటికే ప్రారంబించటం జరిగిందని ఇందులో భాగంగానే ఈ రోజు తమ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్ మెంట్ డ్రైవ్ లు నిర్వహించబడుచున్నావని తెలిపారు. ఈ డ్రైవ్ ల కార్యక్రమంలో పాల్గొని తుది జాబితాకు ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ ,కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి , కళాశాల ట్రైనింగ్%ఁ%ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్:డియన్ వి కృష్ణారెడ్డి అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు , క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ కో-ఆర్డినేటర్స్ విద్యార్థులను పాల్గొని అభినందించారు.

# మహిళా శక్తి కుట్టుకేంద్రం ప్రారంభోత్సవం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వలిగొండ గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సంఘాల ద్వారా మహిళలు టైలరింగ్ నేర్చుకొని ఖాళీగా ఉన్న వారికి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల యూనిఫామ్స్ కుట్టుటకు మహిళా సంఘాల ద్వారా సంఘానికి ఋణం ఇప్పించి మహిళ లకు కుట్టు మిషిన్ కొనుగోలు చేసి వారికి ఒక సెంటర్ ఏర్పాటు చేయాలని స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో వారి వారి కోసం మహిళ శక్తి కుట్టు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది అట్టి కేంద్రాన్ని మన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే గారు ఈరోజు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి , యం.పి.పి , వైస్ యం.పి.పి ఎంపీటీసీ ప్రజాప్రతినిధులు అడిషనల్ డిఆర్డిఓ శ్రీ నివాస్, ఏపిఎం జానీ యం.పి.ఓ కేదారీశ్వర్ , గ్రామపంచాయతీ సెక్రటరీ,సీసీలు రవీందర్ , గౌరీ శంకర్, అశోక్ , గ్రామ సంఘం అధ్యక్షురాలు. ఏవోలు జై సైదమ్మ బి పద్మ బి రాజేశ్వరి బి అరుణ జి మైత్రి బి వనజ సిహెచ్ పద్మ మహిళలు పాల్గొన్నారు

# మారకద్రవ్యాలు గురించి తెలిస్తే మాకు సహకరించండి

- జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి






**సీకే న్యూస్ వైరా నియోజకవర్గం ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం లో పోలీస్ శాఖ వారు మారక ద్రవ్యాలు నిషేధించాలంటూ డ్రగ్స్ గంజాయి లాంటి మహమ్మారి పదార్థాల వల్ల యువత పాడవుతున్నారని వాటిని యువత దూరంగా ఉండాలని ఎవరైనా మత్తు పదార్థాలను సరఫరా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని అలాంటివారు ఎవరైనా ఉంటే ఉన్నారని మీ దృష్టికి వస్తే పోలీస్ వారికి సహకరించాలని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు మారకద్రవ్యాల నిషేధించుటకు సాధన కాలేజీ విద్యార్థులతో పాటు పోలీస్ శాఖ వారు జూలూరుపాడు పోలీస్ స్టేషన్ నుండి చంద్రుగొండ క్రాస్ రోడ్డు దాకా ర్యాలీ నిర్వహించినారు ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ తో పాటు ఏఎస్ఐ తిరుపతిరావు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# చింత స్వరాజ్ రావు పార్థివ దేహానికి నివాళులర్పించిన

మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్.



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాధావత్ హాథిరాం నాయక్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల కేంద్రం లోని వెంగన్నపాలెం గ్రామ వాస్తవ్యులు తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు క్రీ" శే" చింత స్వరాజ్ రావు ఈరోజు ఉదయం అనారోగ్యంతో మరణించగా వారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలతో ఘన నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ మరియు వైరా నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు నున్నా కృష్ణయ్య , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలిపాక వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా నాయకులు ఎస్.కె నాగుల్ మీరా, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు .చెడు మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు : చేగుంట. ఎస్సై బల్ రాజ్







**చేగుంట, జూన్ .26.( సీ కే న్యూస్ ) రిపోటర్. కొండి.శ్రీనివాస్.**
చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేకంగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల చేత ఆంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించడం మరియు చేగుంట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, విద్యార్థులైన మీరు మీ తల్లిదండ్రులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కలిగించాలని,మాదక ద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్స్టెన్సస్ చట్టాన్ని చేసింది అని,ఈ మత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు, కలిగివున్నవారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హులు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల నోడల్ ఆఫీసర్ నీరజ, ఏఎస్ఐ రవీందర్, ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, రావుల వెంకటేష్ సుధాకర్ రెడ్డి,మనోహర్ రావు, సురేందర్,రేఖ, శారద, రమా, పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం విడనాడాలి.

యర్రగాని కృష్ణయ్య ఏ ఐ టి యు సి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 26,** సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని,కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని, పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం మరియు తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్- ఏ ఐ టి యు సి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం మారితే తమ బ్రతుకులు మారతాయని ఎంతో ఆశించిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చిందని విమర్శించారు. బుధవారం కొత్తగూడెం కార్పొరేట్ లో జరిగిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మారి ఆరు నెలలు పూర్తి అవుతున్నప్పటికీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో చేసిన పోరాటాల ఫలితంగా యాజమాన్యంతో కుదిరిన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను కూడా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర నిరాశతో, ఆవేదనతో ఉన్నారని తెలిపారు.ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకు మరియు పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి నాయకులు కే నరసింహ, వినోద, ఆర్ పద్మ, విజయలక్ష్మి, లక్ష్మి ,శ్రీను, శాంత ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన లంబాడిల హక్కుల సాధన కోసం చలో హైదరాబాద్.

- గోర్ బంజారా జాతీయ సమ్మేళనానికి తరలండి.
- లంబాడి హక్కుల పోరాట సమితి సమన్వయ కమిటీ కో కన్వీనర్ న్యాయవాది రమేష్ నాయక్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 26,** టేకులపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఎల్ హెచ్ పి ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ సమన్వయ కమిటీ కో కన్వీనర్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ జూలై 1 న హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగే గోర్ బంజారా జాతీయ సమ్మేళనం, లంబాడి హక్కుల పోరాట సమితి 28 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు బంజారా లు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. జులై 1న జరిగే గోర్ బంజారా జాతీయ సమ్మేళనం గిరిజన తెగల హక్కుల కోసం 27 సంవత్సరాలుగా పనిచేస్తున్న నంగార భేరి, ఎల్ హెచ్ పి ఎస్ 500 జనాభా గల తండాల ప్రత్యేక గ్రామ పంచాయతీలకు 10 శాతం రిజర్వేషన్లను ఇచ్చేలా గత పాలకులపై ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత, చరిత్ర ఎల్ హెచ్ పి ఎస్ కు ఉందని అదే స్ఫూర్తితో భారతదేశ వ్యాప్తంగా 18 కోట్ల మంది బంజారా లు మాట్లాడే గోర్ బోలీ (లంబాడీల భాషను) 8వ షెడ్యూల్లో చేర్చడానికి తండాలలో మౌలిక సదుపాయాలు పెంచడం కోసం గిరిజనులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకై జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనుల కే కేటాయించాలి ఏజెన్సీ చట్టాల అమలు కై రానున్న కాలంలో ఢిల్లీ కేంద్రంగా ఉద్యమాలకు సిద్ధమవుతామని అందుకు జూలై 1న హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని బంజారా సమాజమంతా తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల అగ్రనేతలు హాజరు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా లీగల్ అడ్వైజర్ లౌడియా రమేష్ నాయక్, ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, నాగేశ్వరరావు నాయక్, మాలోత్ రమేష్, రవి, సురేష్,హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మొన్న సారపాక చిన్నారి, నిన్న చర్లలో అమ్మాయి అత్యాచార ఘటనపై న్యాయ విచారణ జరిపించాలి.

- దోషులను కఠినంగా శిక్షించాలి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 26,** మొన్న బూర్గంపాడు మండలంలోని సారపాకకు చెందిన చిన్నారినీ , నిన్న చర్ల మండలంలో చింతకుంట లో పొలం కాలవలో అమ్మాయి చనిపోయి దెబ్బలతో పడిఉన్న మహిళా ,ఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కామ్రేడ్ ముసలి సతీష్ పిలుపునిచ్చారు. చర్ల మండలం కలివేరు పంచాయతీ లింగాలకాలని గ్రామం లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం సబ్ డివిజన్ నాయకురాలు కామ్రేడ్ ఇర్ప సమ్మక్క అధ్యక్షతన జరిగింది. దీనికి సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ ముసలి సతీష్ ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ మొన్న సారపాకలో చిన్నారి నిన్న చర్ల మండలం అమ్మాయి ఘటన చాలా విచారమైందని ఇలాంటి ఘటన సభ్య సమాజం తలదించుకు నేటట్టుగా ఉందని వారు అన్నారు. అన్యం పుణ్యం తెలియని మొన్న బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో చిన్నారిపై నిన్న చర్ల మండలంలో అమ్మాయిపై ఆగాంతకులు అత్యాచారం చేసుంటే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ ఘటనపై ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు చట్టాలు, జోక్యం చేసుకొని సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని వారన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో భారతదేశం వెలిగిపోతుందని అభివృద్ధి చెందుతుందని ప్రగాల్ బాల్ పలుకుతున్న పాలకులు, విష సంస్కృతిని తీసుకువచ్చి యువతని డ్రగ్స్ కి అలవాటు చేస్తూ పెడదోవ పట్టిస్తున్నారని యువత చెడిపోవడానికి ప్రధాన కారణం పాలకులేనని వారన్నారు. విచ్చల విడిగా మద్యం ఏరులై పారిస్తున్న పాలకులే వీటికి సమాధానం చెప్పాలని వారు అన్నారు ప్రభుత్వ లాభాల కోసం మద్యం డ్రగ్స్, జూదం అనేకం విశ్వ సంస్కృతి అలవాట్లను సెల్ ఫోన్లలో బహిరంగంగా పర్మిషన్లు ఇవ్వడం మే వీటికి కారణమని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఆలోచించాలని ఇలాంటి ఘటన జరగకుండా పునరావృత్తం కాకుండా చూసుకోవాలని వారు అన్నారు. 60 ఏళ్ల ముసలమ్మ నుండి ఆరు నెలల చిన్న పాపల వరకు అత్యాచార ఘటనలు జరుగుతున్నాయి అంటే కారణం ఎవరో ఒక్కసారి సమీక్షించుకోవాలని ఆయన ఈ ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వానికి గుర్తు చేశారు. తక్షణమే ఈ చిన్నారి ఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి నిజ నిజాలను నిగ్గు తేల్చి దుండగులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నూతన భవనం ప్రారంభోత్సవం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు జూన్ 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యజిల్లా కేంద్రాన్ని గౌరవ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మరియు. ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి కోటి50 లక్షల రూపాయలు నిధులు కేటాయించి. నూతన జిల్లాప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనము వలిగొండ మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మాణం చేసిన . భవనాన్ని ఈరోజు ప్రారంభోత్సవం నిర్వహించినారు

అదేవిధంగా పొద్దుటూరు గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ ఆర్చి కి పూలమాలవేసి .మినీ హెల్త్ సెంటర్ భవనాన్ని నిర్మిస్తున్నందుకు 20 లక్షల రూపాయలు కేటాయించి భూమి పూజ నిర్వహించినారు . మండల కేంద్రంలో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ను ప్రజలకు ఎమ్మెల్యే మరియు ఎస్సై మహేందర్ లాల్ పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రదర్శన నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జడ్పిటిసి వైస్ ఎంపీపీ ఎంపీటీసీలు . మాజీ ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్. పొద్దుటూరు ఉప సర్పంచ్ దుబ్బ రామకృష్ణ. బొడిగే నరసింహ బద్దం సంజీవరెడ్డి పులిపలుపుల రాములు గౌడ్ గాజుల యాదగిరి పాశం సత్తిరెడ్డి కనకల కిష్టయ్య. గరిసే రవి. వైద్య సిబ్బంది ప్రోగ్రాం ఆఫీసరు డాక్టర్ సుమన్ కళ్యాణ్ డిఎంహెచ్వో డిప్యూటీ డిఎంహెచ్వో డా. యశోద. డిఐఓ డాక్టర్ వంశీకృష్ణ. వలిగొండ వైద్య అధికారి స్వర్ణలత మేడం. డాక్టర్ సుమన్ కళ్యాణ్. డాక్టర్ తేజస్విని డాక్టర్ వెంకటేశం. లూర్దు శౌరి.

సూపర్వైజర్ సువర్ణ కుమారి. ఆశ వర్కర్లు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# యువత బానిస కావాల్సింది పుస్తకానికి మత్తుకి కాదు






**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 26,** ఇల్లందు నియోజకవర్గం, టేకులపల్లి మండలం సులా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్నీ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మరియు ఉప కేంద్రాలలో పాఠశాలల్లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సులు మరియు ర్యాలీలు నిర్వహించటం జరిగింది ఈ సందర్భంగా ప్రజలకు విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించడం జరిగింది మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగించే కొన్ని మాదకద్రవ్యాలైన గంజాయి కొకైన్ నల్లమందు మార్ఫిన్ వంటి డ్రగ్స్ నేటి యువతరాన్ని దారి మళ్లించి చెడు మార్గంలో నడిపిస్తున్నవి అని ధూమపానం మద్యపానం కంటే తీవ్రమైన ప్రభావం చూపే ఈ డ్రగ్స్ ని అక్రమ మార్గంలో అమ్మి స్మగ్లర్లు కోట్లు సంపాదిస్తుంటే దానికి బానిస అయిన యువతరం సర్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారని దీనికి బానిస అయిన వారు దీని లభ్యత కొరకు ఎంతటి నేరాలు ఘోరాలు అకృత్యాలు చేయడానికి కూడా వెనకాడరని వీటి నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్ డ్రగ్స్ మరియు సైకో ట్రాఫిక్ సబ్ స్టాన్సెస్ అనే చట్టం చేసిందని డ్రగ్స్ అమ్మినవారు రవాణా చేసిన వారు మరియు వాడిన వారు ఈ చట్ట పరిధిలో కఠినమైన శిక్షను ఎదుర్కోవాల్సి ఉంటుంది కాబట్టి పిల్లలు యువతరం పెద్దలు ఈ మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండి బాధ్యత కలిగి దీని నిరోధానికి ప్రభుత్వానికి సహకరించవలసిందిగా ఈ సందర్భంగా సిబ్బంది విజ్ఞప్తి చేశారు.యవ్వనంలో బానిస కావాల్సింది పుస్తకానికి అని మత్తుకు గమ్మత్తు కు కాదు అని బానిస కావాల్సింది జీవతానికి అని డ్రగ్స్ కు కాదు అని ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ఆరోగ్య విస్తరణ అధికారి దేవా పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ గుజ్జా విజయ నాగు బండి వెంకటేశ్వర్లు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి, రుక్సానా,చందన, అమూల్య, హారిక, శైలజ, ఇంద్రజ, ఏ ఎన్ ఎమ్ లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేచ్ఛగా పుస్తకాలు అమ్ముతున్న పట్టించుకోని యాదాద్రి DEO


- ప్రైవేట్ విద్యాసంస్థల కొమ్ముగాస్తున్న డీఈఓ నారాయణరెడ్డి.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 26.** పల్లగొర్ల మోదీరాందేవ్

వలిగొండ పవిత్రాత్మ ప్రవేట్ స్కూలుకు సంబంధించిన పుస్తకాలు ఏదేచ్ఛగా అమ్ముతుంటే విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు %బాజ,ూ, దీజ% విద్యార్థి సంఘం నాయకులు పుస్తకాలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని ఫోన్ చేసి చెప్పిన మాకు సంబంధం లేదు అని చెప్పిన యాదాద్రి %ణజూ% నారాయణరెడ్డి %వీజూ% శ్రీధర్ జిల్లాలో పూర్తిగా విఫలం అయిపోయిన విద్యావ్యవస్థ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది పిల్లల ప్రాణాలతో చెలగాటలాడుతున్న %ణజూ% నారాయణరెడ్డి పుస్తకాలు పట్టుకొని రూములు చూపించిన పట్టించుకోని %ణజూ% అది పొంగ మాకు సంబంధం లేదు అని బెదిరిస్తున్న డీఈఓ నారాయణరెడ్డి జిల్లాలో విద్యా వ్యవస్థ అసమర్థత వల్ల ప్రైవేటు స్కూలు ఇష్టానుసారంగా బస్ ఫీజ్ అని బుక్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ యూనిఫామ్ ఫీజ్ అని విద్యార్థుల రక్తం తాగుతున్న దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా నిద్రపోయిన యాదాద్రి జిల్లా విద్యా వ్యవస్థ ఆఫీసర్ల నిర్లక్ష్యం వల్ల గత 2 సంవత్సరాల వ్యవధిలో 5 విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు ఎంతో మంది తల్లిదండ్రులు ఫీజు కట్టలే ప్రభుత్వం మీద తిరగబడాలని %ణజూ% దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించడం లేదు గవర్నమెంట్ ను బదనం చేయాలని చూస్తున్న యాదాద్రి %ణజూ% మీద చర్యలు తీసుకోవాలి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి అధికారి వ్యవస్థను తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు విద్యార్థి తల్లిదండ్రులు %బాజ,ూ,దీజ% సంఘాలు ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు సల్ల మనీల్, లింగస్వామి, సరిత, మహేందర్, భాస్కర్, విజయ్, తదితరులు పాల్గొన్నారు

# సురభి పాల సంఘం నూతన అధ్యక్షునిగా మామిడాల సోమయ్య ఏకగ్రీవంగా ఎన్నిక..



**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 26,** ఆలేరు నియోజకవర్గం లోని రాఘవాపురం (కొలనుపాక) సురభి పాల సంఘం అధ్యక్షుని ఎన్నిక బుధవారం జరిగింది. నూతన అధ్యక్షునిగా మామిడాల సోమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, అంతకు ముందు ముగ్గురు నూతన డైరెక్టర్లుగా మామిడాల భాను, గంగరబోయిన నాగరాజు, మల్ల యాదగిరి ఎన్నికయ్యారు., నూతన అధ్యకుడు, డైరెక్టర్లను సురభి పాల సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు, మాజీ అధ్యక్షుడు గడ్డం నాగరాజు, చుక్కల బాలయ్య, బొంకురి సంతోష్, మామిడాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో మినీ హెల్త్ సెంటర్ భవనం శంకుస్థాపన.

**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు జూన్ 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యజిల్లా కేంద్రాన్ని గౌరవ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మరియు. ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి కోటి50 లక్షల రూపాయలు నిధులు కేటాయించి. నూతన జిల్లాప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనము వలిగొండ మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మాణం చేసిన .భవనాన్ని ఈరోజు ప్రారంభోత్సవం నిర్వహించినారు

అదేవిధంగా పొద్దుటూరు గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ ఆర్చి కి పూలమాలవేసి .మినీ హెల్త్ సెంటర్ భవనాన్ని నిర్మిస్తున్నందుకు 20 లక్షల రూపాయలు కేటాయించి భూమి పూజ నిర్వహించినారు . మండల కేంద్రంలో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ను ప్రజలకు ఎమ్మెల్యే మరియు ఎస్సై మహేందర్ లాల్ పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రదర్శన నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జడ్పిటిసి వైస్ ఎంపీపీ ఎంపీటీసీలు . మాజీ ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్. పొద్దుటూరు ఉప సర్పంచ్ దుబ్బ రామకృష్ణ. బొడిగే నరసింహ బద్దం సంజీవరెడ్డి పులిపలుపుల రాములు గౌడ్ గాజుల యాదగిరి పాశం సత్తిరెడ్డి కనకల కిష్టయ్య. గరిసే రవి. వైద్య సిబ్బంది ప్రోగ్రాం ఆఫీసరు డాక్టర్ సుమన్ కళ్యాణ్ డిఎంహెచ్వో డిప్యూటీ డిఎంహెచ్వో డా. యశోద. డిఐఓ డాక్టర్ వంశీకృష్ణ. వలిగొండ వైద్య అధికారి స్వర్ణలత మేడం. డాక్టర్ సుమన్ కళ్యాణ్. డాక్టర్ తేజస్విని డాక్టర్ వెంకటేశం. లూర్దు శౌరి.



సూపర్వైజర్ సువర్ణ కుమారి. ఆశ వర్కర్లు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# యువత మేలుకో డ్రగ్స్ ని తరిమికొట్టు.

● వలిగొండ ఎస్సై మహేందర్ .

**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు జూన్ 26.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యజిల్లా కేంద్రాన్ని గౌరవ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మరియు. ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి కోటి50 లక్షల రూపాయలు నిధులు కేటాయించి. నూతన జిల్లాప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనము వలిగొండ మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మాణం చేసిన .భవనాన్ని ఈరోజు ప్రారంభోత్సవం నిర్వహించినారు
అదేవిధంగా పొద్దుటూరు గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ ఆర్చి కి పూలమాలవేసి .మినీ హెల్త్ సెంటర్ భవనాన్ని నిర్మిస్తున్నందుకు 20 లక్షల రూపాయలు కేటాయించి భూమి పూజ నిర్వహించినారు . మండల కేంద్రంలో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ను ప్రజలకు ఎమ్మెల్యే మరియు ఎస్సై మహేందర్ లాల్ పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రదర్శన నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జడ్పిటిసి వైస్ ఎంపీపీ ఎంపీటీసీలు . మాజీ ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్. పొద్దుటూరు ఉప సర్పంచ్ దుబ్బ రామకృష్ణ. బొడిగే నరసింహ బద్దం సంజీవరెడ్డి పులిపలుపుల రాములు గౌడ్ గాజుల యాదగిరి పాశం సత్తిరెడ్డి కనకల కిష్టయ్య. గరిసే రవి. వైద్య సిబ్బంది ప్రోగ్రాం ఆఫీసరు డాక్టర్ సుమన్ కళ్యాణ్ డిఎంహెచ్వో డిప్యూటీ డిఎంహెచ్వో డా. యశోద. డిఐఓ డాక్టర్ వంశీకృష్ణ. వలిగొండ వైద్య అధికారి స్వర్ణలత మేడం. డాక్టర్ సుమన్ కళ్యాణ్. డాక్టర్ తేజస్విని డాక్టర్ వెంకటేశం. లూర్దు శౌరి.
సూపర్వైజర్ సువర్ణ కుమారి. ఆశ వర్కర్లు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## యువత మేలుకో డ్రగ్స్ ని తరిమికొట్టు :డాక్టర్ శివప్రసాద్



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)జూన్ 26** ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం ద్వారా యువతపై చాలా ప్రభావం పడుతుంది యువత మేల్కొని బానిసకు గురైన వారు డిఅడిక్షన్ సెంటర్లకు వెళ్లి వాళ్ల భవిష్యత్తును కాపాడి వాళ్ళ కుటుంబ భవిష్యత్తును కూడా కాపాడుకోవాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపైన ప్రత్యేక దృష్టి సారించి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## సామాజిక కార్యకర్త కి డాక్టరేట్ ప్రదానం..

- గుర్తించిన ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్ (ఐపాక్) సంస్థ
- సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా అందుకున్న డాక్టర్. ముప్పిడి రవి






**సి కే న్యూస్ (సంపత్), జూన్ 26:**సామాజిక సేవ కార్యక్రమాలకి గానీ ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్ (ఐపాక్) సంస్థ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. నియోజకవర్గం లోని నార్కట్ పల్లి మండల ఔరవాని గ్రామానికి చెందిన ముప్పిడి రవి పుడమి నేషనల్ బ్లడ్ ఫౌండేషన్ సృష్టికర్త అయినటువంటి డాక్టర్ కృష్ణంరాజు తో పనిచేస్తూ మన తెలంగాణాలో పలు జిల్లాలలో రక్తం అవసరం ఉన్నవారికి కొన్ని వందల మందికి రక్త ధాతలని పంపించి అవసరం తీర్చి సోషల్ వర్కర్ గా గుర్తింపు పొంది అనేక రకాల సేవ కార్యక్రమాలలో పాల్గొని ముందుండి నడిపిస్తూ సేవ చేస్తుండేవారు.వారు చేసే సేవలకు ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్ (ఐపాక్) వారు విడుదల చేసిన డాక్టరేట్ డిగ్రీ కి నామినేషన్ లో ఎంపికైయ్యారు.ఈ అవార్డు ను ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ చే సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా ఢిల్లీ లో గౌరవ డాక్టరెట్ ని అందుకోనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ సాయం

**సి కే న్యూస్ రాజపేట (మహామ్మద్ జహంగీర్) జూన్ 26 :** రాజాపేట గ్రామం బంటు గూడెంలో మరణించిన గోలిన నర్సమ్మ కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ బుధవారం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో మిత్రులు మహేందర్ గౌడ్, నరసింహులు, స్వామి, చింటూ, మహేష్, ప్రశాంత్, బిక్షపతి, నరేష్, రామచంద్రయ్య, నాగరాజు, వినయ్, నవీన్, కనకయ్య, గణేష్, ప్రశాంత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## వెంటనే ఆర్ఐ వెంకట్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలి



**జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుడ్ రెడ్డి పై ప్రభుత్వానికి ఫిర్యాదు**
**షాద్ నగర్ టిఎన్జీవో యూనియన్ సభ్యులు డిమాండ్**
**షాద్ నగర్ ఆర్డీవో, తహసిల్దార్ లకు వినతి పత్రం సమర్పణ**

**సి కె న్యూస్ షాద్ నగర్ : జూన్ 26 :**షాద్ నగర్ తాలూకా టీఎన్జీవో సంఘం నాయకులు బాలానగర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం వెంకట్ రెడ్డి పై ఉన్న సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. బుధవారం షాద్ నగర్ ఆర్డిఓ తాసిల్దార్ కార్యాలయాల్లో వేర్వేరుగా టీఎన్జీవో నాయకులు పలువురు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తీరుపై వినతి పత్రం సమర్పించారు. బాలానగర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన సంఘటన గురించి టీఎన్జీవో సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వెంకటరెడ్డి పై వాడిన అసభ్య పదజాలంను షాద్ నగర్ టీఎన్జీవో యూనిట్ తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వలన సస్పెన్షన్ అయిన వెంకట్ రెడ్డిని విషయంలో పున పరిశీలించి, ఇట్టి విషయంపై అతనిపై ఉన్న సస్పెన్షన్ను ఎత్తివేసి, మళ్లీ తిరిగి పోస్టింగ్ ఇచ్చి ఉత్తర్వులు జారీ చేయాలని, షాద్ నగర్ ఆర్డిఓ, షాద్ నగర్ తహసిల్దార్ లకు షాద్ నగర్ టిఎన్జీవో సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి జే. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు శ్రీనివాసరాజు, ప్రచార కార్యదర్శి బూర్గుల శ్రీహరి, జిల్లా కార్యవర్గ సభ్యులు తేజ్ కుమార్, షాద్ నగర్ మండల సర్వేయర్ భీమ్లా నాయక్, చిట్టిబాబు సిహెచ్ఓ, వెంకటేశ్వర్లు డిపిఎమ్ఓ, షాద్ నగర్ ఆర్డిఓ ఆఫీస్ సిబ్బంది మరియు షాద్ నగర్ తహసిల్దార్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి గనుల విస్తరణ పనులను సందర్శించిన సంస్థ డైరెక్టర్

**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**మండల పరిధిలోని కిష్టారం మరియు జలగం వెంగళరావు సింగరేణి ఉపరితల గనుల విస్తరణ పనులను సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర రెడ్డి, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలోమ్ రాజు బుధవారం సందర్శించారు. గని విస్తరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, బ్లాస్టింగ్ సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలను డైరెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలోమ్ రాజు మాట్లాడుతూ బ్లాస్టింగ్ తీవ్రత పరిమితిమించకుండా చూడాలని చుట్టుపక్కల గ్రామస్తులకు ఇబ్బందికరంగా మారకుండా రక్షణతో కూడిన బొగ్గు వెలికితీతకు సహకరించాలని గని విస్తీర్ణలో మట్టి త్రవ్వకానికి నూతనంగా విధులు చేపట్టిన పీ.సి పటేల్ సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. దీనిలో భాగంగా కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు , ప్రాజెక్ట్ ఇంజనీర్ లక్ష్మణమూర్తి, మేనేజర్లు పి.నరసింహారావు, రామకృష్ణ, సెక్యూరిటీ ఆఫీసర్ ఏ.శ్రీనివాసరావు, గనులను సందర్శించిన వారిలో ఉన్నారు.



## కల్కి సినిమా టికెట్స్ దోపిడీ అరికట్టాలి.

- ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్వహణ.
- అధ్వాన్నంగా సినిమా థియేటర్స్.
- అధికారులు చర్యలు తీసుకోవాలి.
- ఎస్ కె అజీమ్,ప్రధాన కార్యదర్శి, టీడీపీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 26,**భద్రాచలంలో ఈ నెల 27న రిలీజ్ అవ్వబోతున్న కల్కి సినిమాకు ఎప్పుడు లేని విధంగా హైదరాబాదు లో ఐమాక్స్ థియేటర్లో రేటు కన్నా ఎక్కువగా రూ.375లు ఒక షోకు తీసుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా థియేటర్ యజమానులు ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచారు. సామాన్య మానవుడు అభిమాన హీరో సినిమా చూడాలంటే రూ.375లు అంటే అసలు చాలా మందికి సాధ్య పడదు తెలంగాణ గవర్నమెంట్ విడుదల చేసిన జీవోలో 75 రూపాయలు పెంచమని ఉంది కానీ నిబంధనలకు విరుద్ధంగా భద్రాచలం థియేటర్ యజమానులు 375 రూపాయలు పెంచడం జరిగింది అదే కాకుండా ఆన్లైన్లో పెడుతున్నారు. దీంతో అదనంగా రూ.30లు చెల్లించాల్సి వస్తోంది. థియేటర్లు చూస్తే అంతంత మాత్రమే. పేరుకు మాత్రమే ఏసిగా, ఏసీ హాళ్లు. కనీసం గాలి కూడా రాని పరిస్థితి. ఘోరమైన సీట్లు ఏర్పాటు. సీట్ మీద కూర్చుంటే చేతులకు,కాళ్ళకి దెబ్బలు తలిగే పరిస్థితి. టాయిలెట్లు అధ్వాన్నంగా ఉన్నాయి. భద్రాచలంలో ఆన్లైన్లో టికెట్స్ విక్రయం వ్యవస్థను తీసేయాలి. టికెట్లు బుకింగ్ లోనే అమ్మాలి. ప్రభుత్వం నిర్ణయించిన సాధారణ రేట్లకు టికెట్లు అమ్మాలి. అధికారులు భద్రాచలం సినిమాహాల్స్ ను తనికీ చేయాలి. తగు విచారణ చేపట్టాలి. అభిమానులకు జరుగుతున్న అన్యాయంను అరికట్టాలి.



## మండల కేంద్రంలో యాదాద్రి కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ బ్యాంకు ప్రారంభోత్సవం.




**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 26.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా యాదాద్రి కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ బ్యాంకు ప్రారంభోత్సవానికి.
ముఖ్య అతిథులు ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభోత్సవం చేసినారు. మీడియాతో సీఈవో మాట్లాడుతూ ఖాతాదారులకు అనుకూలమైన పని వేళలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో లావాదేవీలు చేసుకోవచ్చని .
అతి తక్కువ బ్యాలెన్స్ 500 రూపాయలతో సేవింగ్ ఖాతా ప్రారంభించవచ్చు అని ఖాతా ఉన్నవారికి లక్ష రూపాయలు ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని.
అతి తక్కువ బ్యాలెన్స్ వెయ్యి రూపాయలతో కరెంటు ఖాతా సౌకర్యం కాలదని బంగారు ఆభరణములపై తక్కువ వడ్డీ మరియు అత్యధిక రుణ సౌకర్యం మా బ్యాంకు ద్వారా వస్తుందని. డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేట్లు డిపాజిట్ల పై నెలసరి వడ్డీ పొందే సౌకర్యం. కల్పిస్తున్నామని.
సీనియర్ సిటిజనులకు 0.5% వడ్డీ అధనముగా వచ్చే విధంగా ఏర్పాటు చేసినమని ప్రతినెలా పొదుపునకు రికరింగ్ డిపాజిట్లు సదుపాయం కలదు అని .అతి తక్కువ అద్దెతో సేఫ్ డిపాజిట్ లాకర్ సౌకర్యం కలదని ఈ విషయము మండల ప్రజలు గమనించి మా బ్యాంకు ద్వారా సేవింగ్ అకౌంట్ తీసుకొని మా సేవలు ఆనందించవలసిందిగా కోరుతున్నాము అని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కో-ఆపరేటివ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు వచ్చిన ముఖ్య అతిథులకు బ్యాంకు సిబ్బంది వారు శాలువాతో సన్మానం చేసినారు.

## యాదాద్రి కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ బ్యాంకు ప్రారంభోత్సవం.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 26.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా యాదాద్రి కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ బ్యాంకు ప్రారంభోత్సవానికి.
ముఖ్య అతిథులు ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభోత్సవం చేసినారు. మీడియాతో సీఈవో మాట్లాడుతూ ఖాతాదారులకు అనుకూలమైన పని వేళలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో లావాదేవీలు చేసుకోవచ్చని .
అతి తక్కువ బ్యాలెన్స్ 500 రూపాయలతో సేవింగ్ ఖాతా ప్రారంభించవచ్చు అని ఖాతా ఉన్నవారికి లక్ష రూపాయలు ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని.
అతి తక్కువ బ్యాలెన్స్ వెయ్యి రూపాయలతో కరెంటు ఖాతా సౌకర్యం కాలదని బంగారు ఆభరణములపై తక్కువ వడ్డీ మరియు అత్యధిక రుణ సౌకర్యం మా బ్యాంకు ద్వారా వస్తుందని. డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేట్లు డిపాజిట్ల పై నెలసరి వడ్డీ పొందే సౌకర్యం. కల్పిస్తున్నామని.
సీనియర్ సిటిజనులకు 0.5% వడ్డీ అధనముగా వచ్చే విధంగా ఏర్పాటు చేసినమని ప్రతినెలా పొదుపునకు రికరింగ్ డిపాజిట్లు సదుపాయం కలదు అని .అతి తక్కువ అద్దెతో సేఫ్ డిపాజిట్ లాకర్ సౌకర్యం కలదని ఈ విషయము మండల ప్రజలు గమనించి మా బ్యాంకు ద్వారా సేవింగ్ అకౌంట్ తీసుకొని మా సేవలు ఆనందించవలసిందిగా కోరుతున్నాము అని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కో-ఆపరేటివ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు వచ్చిన ముఖ్య అతిథులకు బ్యాంకు సిబ్బంది వారు శాలువాతో సన్మానం చేసినారు.

## డి ఆర్ డి ఓ. సెర్ప్ ఆధ్వర్యంలో. మహిళా శక్తి కుట్టుకేంద్రం ప్రారంభోత్సవం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 26.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వలిగొండ గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సంఘాల ద్వారా మహిళలు టైలరింగ్ నేర్చుకొని ఖాళీగా ఉన్న వారికి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల యూనిఫామ్స్ కుట్టుటకు మహిళా సంఘాల ద్వారా సంఘానికి ఋణం ఇప్పించి మహిళ లకు కుట్టు మిషిన్ కొనుగోలు చేసి వారికి ఒక సెంటర్ ఏర్పాటు చేయాలని స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో వారి వారి కోసం మహిళ శక్తి కుట్టు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది అట్టి కేంద్రాన్ని మన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే గారు ఈరోజు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి , యం.పి.పి , వైస్ యం.పి.పి ఎంపీటీసీ ప్రజాప్రతినిధులు అడిషనల్ డిఆర్డిఓ శ్రీ నివాస్, ఏపిఎం జానీ యం.పి.ఓ కేదారీశ్వర్ , గ్రామపంచాయతీ సెక్రటరీ,సీసీలు రవీందర్ , గౌరీ శంకర్, అశోక్ , గ్రామ సంఘం అధ్యక్షురాలు. ఏవోలు జై సైదమ్మ బి పద్మ బి రాజేశ్వరి బి అరుణ జి మైత్రి బి వనజ సిహెచ్ పద్మ మహిళలు పాల్గొన్నారు

## నూతన చట్టాలపై అవగాహనా సదస్సు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 26,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జిల్లా కోర్టుల భవన సముదాయంలో, జూలై 1 నుండి అమలు కానున్న క్రిమినల్ మేజర్ చట్టాలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ న్యాయవాదులకు అవగాహన కలిగించారు. కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన చట్టాలు భారతీయ న్యాయ స%శీ%హిత, భారతీయ సురక్ష స%శీ%హిత,, భారతీయ సాక్ష అధినీయం 2023 లపై పాత చట్టాలలో కొత్త చట్టాలలోనున్న తేడాలను సెక్షన్ల వారీగా న్యాయవాదులకు విశదీకరించారు. దీనివల్ల న్యాయవాదులకు అవగాహన సదస్సు ఎ%శీ%తగానో ఉపయోగపడుతుందని ఇంకా ఇటువంటి సదస్సులు రాబోయే రోజులలో అనేకం నిర్వహిస్తామని బార్ అధ్యక్షుడు లక్కినేని తెలిపారు. ఈ సదస్సుకు పాండురంగ విట్టల్ వందన సమర్పణ చేశారు. న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## బి జె పి అశ్వాపురం మండలం నూతన అధ్యక్షునిగా కల్లూరి రామారావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 26,**
బుధవారం భారత జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కే.రంగా కిరణ్ ఆధ్వర్యంలో జిల్లాలోని జరిగిన పార్టీ సమావేశ ప్రాంగణంలో ఇప్పటి వరకు జరిగిన ఎం ఎల్ ఏ , ఎం ఎల్ సీ ఎన్నికలలో మండల అధ్యక్ష ఇంచార్జ్ గా పార్టీకి పనిచేసినటు వంటి అశ్వాపురం మండలం అమెర్ధ గ్రామ స్థిర నివాసి కల్లూరి రామారావు భారత జనతా పార్టీ అశ్వాపురం మండల నూతన అధ్యక్షునిగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారత జనతా పార్టీ పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పోడియం బాలరాజు మాట్లాడుతూ ఏకగ్రీవంగా అశ్వాపురం మండలానికి నూతన అధ్యక్షులు ఎన్నికై పదవి చేపడుతున్న రామారావును ప్రత్యేకంగా అభినందించారు అలాగే మండలంలో పార్టీకి నూతన ఉత్సాహాన్ని కలిగించేలా మున్ముందు జరగబోయే కార్యక్రమాలలో పాల్గొని ముందుండి నడిపించాలని తరువాత జరగబోయే ఎన్నికలలో తమ పార్టీంనే గెలుస్తుందని అదే గేయంతో పనిచేస్తూ అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ పార్టీని బలోపేతం చేయాలని ఆ విధంగా ముందుకు సాగేలా అందరూ కృషిచేసేలా రామారావు ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తారని ప్రసంగించారు.

## పాలకులు మారిన... తండాల అభివృద్ధి మాత్రం శూన్యం

- ఇంకెన్నాళ్లు ఈ రోడ్డుతో గోస అంటూ ఆవేదన
- గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 1.20 కోట్ల నిధులు మంజూరు
- జీడి గడ్డ తండాకు బిటి రోడ్డు పనులు ప్రారంభించేది ఇంకెన్నాళ్ళు.?



**సి కే న్యూస్ షాద్ నగర్ :జూన్ 26:**గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపరచడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్ల గ్రామానికి చెందిన జీడి గడ్డ తండాకు బిటి రోడ్డు నిర్మాణానికి 1.20 కోట్ల నిధులు మంజూరు చేశారు. అంతలోనే శాసనసభ ఎన్నికల కోడ్ కూసింది . ఎన్నికల అనంతరం టిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలు కావడంతో రోడ్డు పనులు పెండింగ్ లో పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన మొదలైన జీడిగడ్డ రోడ్డు మరమ్మతుల పై ఊసే లేదని తండవాసులో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చినుకు పడితే ప్రధాన రహదారి పై కాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని విద్యార్థులు ఉద్యోగులు రైతులు వాపోతున్నారు. రైతులు పండించిన పంటలు, అత్యవసర సమయంలో వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి ఉన్న ప్రాంతాలకు తరలి వెళ్లే క్రమంలో గుంతల మయంగా మారిన రోడ్డుతో వాహనాలు ధ్వంసం అవుతున్నాయని ,దీంతో తండా వైపు ఎవ్వరు రావడంలేదని దిగులు చెందుతున్నారు.షాద్ నగర్ శాసనసభ సభ్యులు విర్ల పల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు పనులు ప్రారంభం అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని తండావాసులు విజ్ఞప్తి చేశారు.

# మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం.

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 26,** మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి అన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగ బుధవారం ధన్వంతరి ఫార్మాసూటికల్ కళాశాల, సుజాతనగర్ లో జరిగిన న్యాయ చైతన్య కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. యువతకు దుఃఖం కలిగిన సందర్భములలో మత్తు పదార్థాలకు అలవాటు పడి దానిని వ్యసనంగ మార్చుకుంటున్నారని అన్నారు. బంధాలు లేకపోవడం కూడా డ్రగ్స్ అలవాటుకు కారణమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు. ముఖ్యంగ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగ ఉండాలని అన్నారు. కళాశాలలో మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల పై జరిగే అనర్ధాల పై కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ కలిగి చెడు అలవాటులకు లోను కాకుండా ఉండాలని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సి. రాజ్యలక్ష్మి అన్నారు. కార్యక్రమం అనంతరం మత్తుపదార్థములకు దూరంగా ఉంటామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, కళాశాల చైర్మన్ డాక్టర్ ఏ.భాస్కర్, వైస్ చైర్మన్ డాక్టర్ సి. రాజ్యలక్ష్మి, సుజాతనగర్ ఎస్సై జుబేదా బేగం,ప్రిన్సిపల్స్ డాక్టర్ రామ కోటేశ్వరరావు, డాక్టర్ జి. నాగరాజు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి, పార లీగల్ వాలంటీర్ బి. రాజమణి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో తాండ్ర వినోద్ రావు.

**రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని పిలుపు.**



**ఖమ్మం / తల్లాడ జూన్ 26 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలం కల కోడిమ గ్రామంలో సంగీతం శ్రీనివాసరావు వారి కుమారుడు సాయిచంద్ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభిస్తున్న గంగాభవాని వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా పార్లమెంటు మరియు బీజేపీ జిల్లా నాయకులు తాండ్ర వినోద్ రావు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా బీజేపీ ఖమ్మం జిల్లా పార్లమెంట్ జిల్లా నాయకులు తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ తల్లాడ మండలం కలకోడిమ గ్రామంలో వాటర్ ప్లాంట్ నూతనంగా నిర్మించడం చాలా సంతోషంగా ఉందాని, గ్రామంలో త్రాగునీటికి అవసరమైనా సమస్యను గుర్తించి ప్రజలకు మినరల్ వాటర్ అందించే విధంగా చర్యలు తీసుకున్న సంగీతం శ్రీనివాస్ రావుని కుమారుడు సాయి చంద్ ని అభినందించారు.ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో జిల్లా ప్రజలు,నాయకులు, కార్యకర్తలు నా గెలుపు కోసం ఎలాగైతే కష్టపడి పనిచేసారో అదేవిధంగా రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా ప్రతి గ్రామంలో బీజేపీ పార్టీ తరపున పోటీ చేసే విధంగా కృషి చేయాలని స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు అందరూ పని చేయాలని, ఎప్పుడు ఈ జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఏ సమస్యలు ఉన్న అందరూ కలవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు,బీజేపీ మండల నాయకులు ధూపాటి భద్రరాజు,జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రవి రాథోడ్, జిల్లా నాయకులు క్రిష్ణ రాథోడ్,సంగీతం సాయి చంద్,బాలాజీ నాయక్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గాదె క్రిష్ణ రావు, బీజేపీ మండల నాయకులు రాయల రమేష్,యల్లాంకి సుధాకర్,శీలం పుల్లారెడ్డి, గురునాథం,చల్లా నరేష్,కలకుడిమ గ్రామ పెద్దలు దిరిసాల నరసింహారావు,వడ్డే రామారావు,మాజీ సర్పంచ్ ఆదూరి దాసు రావు,గ్రామ నాయకులు తాటికొండ నాగాచారి ముదిగుండ్ల శ్రీనివాస్, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## నా జీవితం ప్రజాసేవకు అంకితం

- చదువుకు పేదరికం అడ్డు కాకూడదు
- విద్యార్థులకు సొంత ఖర్చులతో నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన
- యువ నాయకులు అయ్యప్ప



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 26:**నా జీవితం ప్రజా సేవకు అంకితం అని చదువుకు పేదరికం అడ్డు కాకూడదని జిల్లా యువ నాయకులు అయ్యప్ప అన్నారు.

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల యందు చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు అయ్యప్ప తన సొంత ఖర్చులతో నోట్ పుస్తకాలు పెన్నులు బాగ్స్ పలకలు ను పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ
ప్రతీ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పుస్తకాలు పంపిణీ చేయటం జరిగిందనీ పేద పిల్లలు ఐన బాగా చదువుకునే పిల్లలకి తను ఎప్పుడు సహాయం చేయడానికి ప్రజాసేవలో ముందుంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి ఉపాధ్యాయులు మరియు అంగన్వాడీ ఉపాధ్యాయులు ఆశ వర్కర్స్ సిబ్బంది గ్రామస్తులు విద్యార్థులు పాల్గొనీ అయ్యప్పను అభినందించారు.

## డ్రగ్స్ రహిత రాష్ట్రమే లక్ష్యంగా 2కే రన్.






**-మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత..**
**-తల్లాడ ఎస్ఐ బి.కొండలరావు..**

**ఖమ్మం / తల్లాడ / జూన్ 26 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**
తల్లాడ: మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు యాంటీ డ్రగ్స్ వారియర్ గా నిలిచి భవిష్యత్తు నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఖమ్మం సిపి సునీల్ దత్ ఆదేశం మేరకు తల్లాడ ఎస్సై బి.కొండలరావు ఆధ్వర్యంలో బుధవారం రెడ్డిగూడెం క్రీస్తు కాలేజీ నుంచి తల్లాడ ప్రభుత్వ పాఠశాల వరకు 2కే రన్,ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లాడ రింగ్ సెంటర్లో స్టూడెంట్స్ తో మానవహారం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి.కొండలరావు మాట్లాడుతూ యువత మేలుకొని మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి యువత యొక్క భవిష్యత్తును మెరుగుపరచు కోవాలన్నారు.. మత్తు అనే మహమ్మారి నుండి కాపాడేందుకు ప్రజలు భాగస్వామిలు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ జీవితాన్నే నాశనం చేయడంతో పాటు భవిష్యత్తు లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావద్దని విజ్ఞప్తి చేశారు. మాదగద్రవ్యాల వినియోగం అన్నిటికంటే భయంకరమైన వ్యాధిని అది చాప కింద నీరులా వ్యాప్తి చెందకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాల రవాణా సరఫరా వినియోగాన్ని నిర్మూలించి తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలనేదే ఇప్పటి కార్యచరణ చట్టం చేసి అమలు చేస్తుందని రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి వినియోగంతో జరిగే అనార్ధాలను వివిధ శాఖ సమన్వయంతో పోలీసు శాఖ ప్రజల అవగాహన కల్పిస్తుందని, గంజాయి విక్రయాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 87126 71111 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సమాచారాన్ని ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవికుమార్,ఎండిఓ చంద్రమౌళి, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి,యువజన కాంగ్రెస్ నాయకుడు ఎర్రి నరసింహారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు కటికి కిరణ్, బిల్లుపాడు కాంగ్రెస్ నాయకులు సామినేని రామప్పరావు,షేక్ జమాల్, రవీంద్ర, పోలీస్ సిబ్బంది, తల్లాడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిపల్లి నారాయణ, పాత్రికేయులు, విద్యార్థి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు గౌడలకు అందే విధంగా కృషి చేస్తా..

గౌడల బాధలను తెలుసుకున్న రాష్ట్ర అధ్యక్షులు కేశవ్ గౌడ్..



**ఖమ్మం /తల్లాడ, జూన్ 26 ( సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ):**సమాజంలో గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర పెద్దలతో మాట్లాడి కృషి చేస్తానని ఏజెన్సీ ప్రాంత తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు కంటే కేశవ గౌడ్ పేర్కొన్నారు.
బుధవారం ఖమ్మంజిల్లా పర్యటనలో భాగంగా వియ్యం బంజర్ గ్రామంలో పలువురు గౌడ సోదరులను ఆయన కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను వారు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కేశవ గౌడ్ మాట్లాడుతూ కులవృత్తినే దైవంగా భావించి ఉన్నత విద్యను అభ్యసించి గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ఉద్యోగాలు రాక ఎంతోమంది కులవృత్తి చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని గుర్తు చేశారు. గౌడ కులస్తులకు సొసైటీ నిర్మించాలని, సేఫ్టీ మోకులు అందించాలని, వాహనాలు ఇప్పించాలనీ కోరారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలకు అనుకూలంగా సభ్యత్వ కార్డులు జారీ చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా కేశవ గౌడ్ తెలిపారు.

## వైద్యశాలను ప్రారంభించిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.





**సంగారెడ్డి జిల్లా, సి కే న్యూస్** సంగారెడ్డి క్రొత్త బస్ స్టాండ్ ఎదురుగ, ప్రతినిత్యం రవాణా సౌకర్యం కలిగి, అందరికి అందుబాటు సౌకర్యం కల 'బాలాజీ హాస్పిటల్స్ సూపర్ స్పెషాలిటీ ఓపిడి క్లినిక్స్' ను ప్రారంభించిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఇట్టి నూతన వైద్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారితో పాటు టిజిఐఐసి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నిషా గుర్లాగైన్ యొక్క దేశీ అందం హృదయాల ను దోచుకుంది

# మీనాక్షి మరో జబర్దస్త్ ఛాన్స్..?



సినీ పరిశ్రమలో ఏ హీరోయిన్ కు ఎంత క్రేజ్ వస్తుందో.. ఏ హీరోయిన్ ఎందుకు ఫేడవుట్ అవుతుందో చెప్పడం కష్టం. కొందరు టాలెంట్ తో మెప్పిస్తూ ప్రేక్షకుల మనసులు గెలుస్తుంటే.. మరికొందరు టాలెంట్ ఉన్నా కూడా అదృష్టం కలిసి రాక అలా వెనకపడుతుంటారు. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో హీరోయిన్స్ అంతా కూడా అందం అభినయం రెండిటిలో తమ టాలెంట్ చూపిస్తున్నారు. వారిలో కాస్త స్పెషల్ గా అనిపించిన వారికి వరుస అవకాశాలు వస్తున్నాయి. అలాంటి వారిలో ఒకరిగా పేరు తెచ్చుకుంది ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. సుశాంత్ నటించిన ఇచ్చుట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన మీనాక్షి ఆ సినిమాతో ఆడియన్స్ ని అలరించింది. ఆ తర్వాత ఖిలాడి, హిట్ 2 సినిమాల్లో నటించింది. సూపర్ స్టార్ మహేష్ గుంటూరు కారంలో మహేష్ మరదలిగా మెప్పించింది మీనాక్షి. గుంటూరు కారంలో ఆమె చేసిన పాత్ర వల్ల ఆమె ఫ్యాన్స్ కాస్త నొచ్చుకున్నా ఆ సినిమాలో నటించడం వల్ల మెగాస్టార్ విశ్వంభరలో ఛాన్స్ అందుకుంది. చిరు నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ విశ్వంభర సినిమాలో మీనాక్షి ఒక ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తుండగా లేటేస్ట్ గా అమ్మడికి మరో లక్కీ ఛాన్స్ వచ్చిందని తెలుస్తుంది. విక్టరీ వెంకటేష్ అనీల్ రావిపుడి కాంబోలో రాబోతున్న సినిమాలో మొన్నటిదాకా త్రిష హీరోయిన్ గా నటిస్తుందని వార్తలు రాగా లేటెస్ట్ గా ఈ సినిమాలో మీనాక్షి చౌదరికి ఛాన్స్ ఇచ్చారని తెలుస్తుంది. ఒకప్పుడు హీరోయిన్స్ సీనియర్ స్టార్ సినిమాల్లో నటించడానికి కాస్త ఆలోచించారు కానీ ఇప్పుడు అలా కాకుండా వచ్చిన ప్రతి ఛాన్స్ చేస్తూ వస్తున్నారు.ఖకింగ్ నాగార్జున నటించిన నా సామిరంగ సినిమాలో ఎలాగైతే ఆషిక రంగనాథ్ నటించి మెప్పించిందో ఇప్పుడు వెంకటేష్ సినిమాకు కూడా మీనాక్షి ఓకే చెప్పింది. అనీల్ రావిపుడి వెంకటేష్ సూపర్ హిట్ కాంబో హ్యాట్రిక్ సినిమాగా వస్తున్న ఈ ప్రాజెక్ట్ లో మీనాక్షి చౌదరి నటించడం ఆమె కెరీర్ కు మంచి బూస్టింగ్ ఇస్తుందని చెప్పొచ్చు. ఈ సినిమాతో పాటుగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మట్కా సినిమాలో కూడా మీనాక్షి చౌదరి హీరోయిన్ గా చేస్తుంది. వరుస భారీ సినిమాలతో మీనాక్షి కెరీర్ స్ట్రాంగ్ చేసుకుంటుందని చెప్పొచ్చు.



ఆరెంజ్ చీరలో సానియా అయ్యప్పన్ మంత్రముగ్ధు లను చేసే క్షణాలు

# మైండ్ బ్లాక్ చేసిన మంచు లక్ష్మి



మంచు లక్ష్మి తెలుగు చిత్రసీమలో ప్రముఖ నటి, నిర్మాత, బుల్లితెర హోస్ట్. ఆల్ రౌండర్ నైపుణ్యంతో మంచు ఫ్యామిలీకే వన్నె తెచ్చిన మహిళ. ఇటీవల మంచు లక్ష్మి సోషల్ మీడియాల్లోను స్పీడ్ గా ఉన్నారు. రెగ్యులర్ గా ఇంటర్నెట్ లో అబ్బురపరిచే ఫోటోషూట్లను షేర్ చేస్తుంటే, వాటిని అభిమానులు జోరుగా వైరల్ చేస్తున్నారు. ఇటీవలే తెల్ల చీరలో ఎంతో అందంగా కనిపించిన ఫోటోలను షేర్ చేసిన లక్ష్మి మంచు ఇంతలోనే ఈరోజు పూర్తి కాంట్రాస్టుగా కొత్త లుక్ తో ప్రత్యక్షమైంది. ఈ లుక్ కి ఇన్ స్టా హీటెక్కుతోంది.  లక్ష్మీ లుక్ సంథింగ్ స్పెషల్ గా ఆకర్షిస్తోంది. బ్రౌన్ లిప్ షేడ్, పింక్-టింటెడ్ చిక్స్, కాజల్ మాస్కరా లాడెన్ కనురెప్పలతో అందమైన మేకప్ లుక్ లో మంచు లక్ష్మి కనిపించింది. లక్ష్మి మంచు శరీరంపై అక్కడక్కడా టాటూలు ఎంతో అందంగా ఒద్దికగా ఒదిగిపోయి కనిపిస్తున్నాయి. ముఖ్యంగా లక్ష్మీ మంచు బోల్డ్ లుక్ ని చూడగానే ఫ్యాన్స్ మైండ్ బ్లాక్ అయిందంటూ కామెంట్ చేస్తున్నారు. లక్ష్మీ మంచు ఇన్నర్ ని ధరించి స్వేచ్ఛగా అందాలను ఎలివేట్ చేసిన తీరుకు మంత్ర ముగ్ధులు అయిపోతున్నారు. ఆ మెడలో ధరించిన హెవీ వర్క్ డిజైనర్ హారం తనలో హాట్ కంటెంట్ ని పదింతలు పెంచింది. యాన్ ఓడే టు ది ఆస్కార్స్ అనే ట్యాగ్ తో ఈ ఫోటోషూట్ ని షేర్ చేసింది. మంచు లక్ష్మి మునుపెన్నడూ చూడనంత హాట్ గా కనిపిస్తోంది అంటూ అభిమానులు దీనికి కాంప్లిమెంట్లు ఇస్తున్నారు. నిజానికి హాలీవుడ్ లో నటిగా కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్ కి వచ్చిన లక్ష్మీ మంచు కెరీర్ లో కొన్ని ఫైనెస్ట్ క్యారెక్టర్లతో హృదయాలను గెలుచుకున్నారు. ఇటీవల హాలీవుడ్ కి మళ్లీ వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారని గుసగుసలు వినిపించాయి. రాజ్ అండ్ డీకే లాంటి ప్రతిభావంతులు లక్ష్మీ మంచులోని ట్యాలెంటును భవిష్యత్ లో సద్వినియోగం చేసేందుకు ఆస్కారం ఉందని, వెబ్ సిరీస్ లలో నటించేందుకు ఛాన్సుందని కూడా నెటిజనుల్లో చర్చ సాగింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. పిట్టకథలు, మాన్ స్టర్ లాంటి సినిమాల తర్వాత లక్ష్మి మంచు పెద్ద తెరపై కనిపించలేదు. తదుపరి తన ప్రణాళికలు ఏమిటన్నది కూడా వెల్లడి కావాల్సి ఉంది.